www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం 29, మార్చి 2025 పేజీలు: 04



## పార్టీలకతీతంగా నిరు పేదలందరికీ

# ఇందిరమ్మ ఇండ్లు

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



(నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు) -మార్చి 28:

శుక్రవారం దేవరుప్పుల మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నా లకవత్ తండాలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అన్ని పార్టీల నిరుపేదలందరికీ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల పునాది భూమి పూజ కార్యక్రమంలో, ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి అనంతరం కొడకండ్ల మండలం నీలి బండ తండాలో అర్హులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా

మిగతా 2లో..



## అసత్య ప్రచారాలకు

# ధీటుగా

## సమాధానమివ్వండి

### కార్యకర్తలతో ఝాన్సీరెడ్డి



వివరాలు 2లో..

## మత సామరస్యానికి ప్రతీక

# రంజాన్ పండుగ

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-మార్చి 28:

శుక్రవారం పాలకుర్తి పట్టణంలోని బాషరత్ ఫంక్షన్ హాల్‌లో ముస్లిం సోదరుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రంజాన్ మాసం పవిత్రతకు, సహనానికి, సౌభ్రాతృత్వానికి ప్రతీక. ఈ నెలలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలతో తమ ఆత్మశుద్ధిని పెంపొందించుకుంటారు. అలాంటి మాసాన్ని ప్రత్యేకంగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమాలు మిగతా 2లో..








# అసత్య ప్రచారాలకు దీటుగా సమాధానమివ్వండి

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 28:** పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ నాయకులతో జరిగిన సమీక్షా సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గ ఇం చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశం లో పార్టీ కార్యకలాపాల ప్రస్తుత పరిస్థితి, బూత్ స్థాయి కార్య కర్తల చొరవ, స్థానిక ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్ర మాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ప్రతి నా యకుడు తన స్థాయిలో కృషి చేయాలి. ప్రజల్లోకి వెళ్లి ప్రభు త్వ పథకాల గురించి తెలియజేయడం, వారి సమస్యలు తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ద్వారా పార్టీకి మరింత మద్దతు చేకూరుతుంది" అని తెలి పా రు. అదేవిధంగా, త్వరలో జరిగే ఎన్నికల దృష్ట్యా నాయకు లు గ్రామాలు, బూత్‌ల వారీగా సమన్వయం కలిగి పని చే యాలని సూచించారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే రీతిలో చురుకుగా వ్యవహరించాలని, స్థా నిక సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలవాలని వారు పేర్కొన్నారు. సమావేశంలో బ్లాక్ అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుడు, మండల అధ్యక్షుడు, స్థానిక నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పార్టీలకతీతంగా నిరుపేదలందరికీ..
# ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం..

(మొదటిపేజీ తరువాయి..)

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళు తుందని ఎమ్మెల్యే అన్నారు. లబ్ధిదారులకు మంజూ రైన ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషదాయకంగా ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరామ్మ ఇండ్లు కట్టించే బాధ్యత తానే తీసుకుంటానని, నిరుపేద కుటుంబాలకు అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరిగిందన్నా రు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో,నిజమైన లబ్ధి దారులకు ఇందిరమ్మా ఇండ్లు కేటాయించడం, జరుగుతుందన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## మత సామరస్యానికి
# ప్రతీక రంజాన్

(మొదటిపేజీ తరువాయి..)

సామాజిక ఐక్యతకు మార్గం వేస్తున్నాయి. మతాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ కలిసి, కట్టుగా ఉండే దిశగా ఇటువంటి కార్యక్ర మాలు ఎంతో ఉపయోగపడతాయి అని అన్నారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని ప్రజల సమస్యలు పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ముఖ్యంగా మైనారిటీ వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి అవగాహన కల్పిస్తూ, అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, యువజన నాయకులు, మతపెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.




# రూ.కోటి పైనే విలువైన గంజాయి దహనం

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 28

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సీజ్ చేయబడిన ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయలు (1,28,29,400/-) విలువైన 513 కేజీ 176 గ్రాముల గంజాయిని మహబూబాబాద్ జిల్లా పోలీసులు ధ్వంసం చేశారు. కాకతీయ మెడిక్లీన్ ఏజెన్సీ, ఊర్సుగుట్ట, హన్మకొండలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఖూ% మాధకాద్రావ్యాల నిరోధక శాఖ ఆదేశాలమేరకు డ్రగ్ డిస్పోసల్ కమిటీ సభ్యుల సమక్షంలో గంజాయి దహనం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ గంద్రతి మోహన్,టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, గూడూరు సీఐ సూర్య ప్రకాష్, మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్,మరిపెడ సీఐ రాజకుమార్, అధికారులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు గత కొంతకాలంగా చేపట్టిన విస్తృత తనిఖీల్లో పట్టుపడి 9 కేసులలో స్వాధీనం చేసుకున్న



గంజాయిని జిల్లా మద్దకద్వావ్యాల నిరోధక చట్టం నిబంధనల ప్రకారం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని,యువతను డ్రగ్స్ మాయలోకి దూరనీయకుండా అవగాహన కార్యక్రమాలు, కఠినమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం గురించి సమాచారం అందిస్తే ఆ వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# తొర్రూర్ బస్టాండ్ లో గంజాయి పట్టివేత

### గంజాయిని తరలిస్తున్న వ్యక్తులు మహారాష్ట్రకు చెందిన వారిగా గుర్తింపు అదుపులోకి తీసుకొని విచారిస్తున్న పోలీసులు : ఎస్సై జి.ఉపేందర్

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 28



తొర్రూర్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ లో గంజాయిని తరలిస్తున్న సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై జి.ఉపేందర్ తెలిపిన వివరాల మేరకు శుక్రవారం ఉదయం పదుకొండు గంటలకు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు బస్టాండ్ లో ఒకటో నెంబర్ ప్లాట్ ఫారం వద్ద అనుమానాస్పదంగా ఉండడంతో వారి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా 9.5 కేజీల ఎండు గంజాయికి మహారాష్ట్రకు తీసుకెళ్తున్న ఇద్దరు వ్యక్తులు వికాస్ పీతాంబర మోతే, నరేష్ పాండురంగ లు మహారాష్ట్రకు చెందిన వారిగా గుర్తించి వారి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించి నిందుతులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి. ఉపేందర్ తెలిపారు...



# బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జైలు శిక్ష

తొర్రూరు నేటి పోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 28

గుడుంబా రవాణా తయారీ కేసులో పట్టుబడి బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి ఖమ్మం జైలుకు తరలించినట్లు ఎక్సైజ్ ఇన్చార్జ్ రాజేశుని ప్రవీణ్ తెలిపారు.

సీఐ తెలిపిన వివరాల మేరకు.... తొర్రూరు ఎక్సైజ్ పరిధిలోని పెద్దవంగర మండలం ఎల్బి తండాకు చెందిన జాటోతు రాజు తండ్రి హరి సింగ్ గతంలో గుడుంబా తయారీ విక్రయాలు జరుపుతూ పట్టుబడగా వారిని ఎక్సైజ్ అధికారులు స్థానిక తహసీల్దారుల ఎదుట బైండోవర్ చేశారు. బైండోవర్ ఉల్లంఘించి అదే తరహాలో సారావిక్రయాలు జరుగుతుండడంతో ఎక్సైజ్ అధికారులు బ్రీచ్ కేసులు నమోదు చేశారు.స్థానిక కోర్టులో హాజరు పరచగా వారికి జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు. నిందితులను ఎక్సైజ్ ఎస్సై రవళి రెడ్డి, ఎం.శంకర్ ఆధ్వర్యంలో ఖమ్మం జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్చార్జి ప్రవీణ్ మాట్లాడుతూ నాటు సారాయి తయారీ రవాణా చేసిన నేరమని, నల్ల బెల్లం రవాణా చేసిన అమ్మడం కొనడం జరిగిన చట్ట విరుద్ధమని అన్నారు.

# ప్రజా ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



### గోపాల గిరిలో సిసి రోడ్డు శంకుస్థాపన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 28

కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతాయని తోరూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని గోపాలగిరి గ్రామంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, ఝాన్సీ రెడ్డి లు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నాడని అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిల సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, చర్లపాలెం,గోపాలగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి, చింతకుంట్ల లక్ష్మణ్, యన మల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 ర్యాంకర్ కు ఎమ్మెల్యే ఘన సన్మానం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



పెబ్బేరు మండల కేంద్రానికి చెందిన అజయ్ కుమార్ రెడ్డి ఇటీవల నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలలో సత్తా చాటి ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయనకు శాలువాలతో సన్మానించి అభినందించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివే ప్రతి విద్యార్థికి మంచి గుర్తింపు ఉంటుందని, జోనల్ టాపర్, రాష్ట్ర 17వ ర్యాంకు సాధించిన అజయ్ కుమార్ రెడ్డి ప్రతి ఒక్కరికి ఆదర్శవంతంగా నిలిచాడని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి పండగలు ప్రతీకలు

### -పెబ్బేరు ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

మతసామరస్యానికి పండుగలు ప్రతీకలుగా మిగులుతాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తరఫున పెబ్బేరు మండల కేంద్రంలోని మసీదులో ప్రభుత్వం తరఫున సహారా ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే పండ్లను తినిపించి శుభాకాంక్షలు



తెలియజేశారు.హిందూ ముస్లిం తేడా లేకుండా ఇలాంటి పండుగలు కలిసి జరుపుకోవడం ఐక్యతకు నాందిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ సుందరి పోటీలను వ్యతిరేకిద్దాం






## అందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతమా ప్రగతి శీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) పగిడి పాల తిరుపతమ్మ.

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 28

72వ ప్రపంచ సుందరి పోటీలను వ్యతిరేకిద్దాం అందాల పోటీల మలసాధికారుతకు సంకేత మనీ పిఓడబ్ల్యూ పగిడి పాల తిరుపతమ్మ అన్నారు. శుక్రవారం తోరూర్ మండల కేంద్రంలోని ఎవో బాలకిషన్ మెమొరాండం ఇచ్చిన అనంతరం ఉద్గుల కనకమ్మ డివిజన్ సహాయ కార్యదర్శి అధ్యక్షతన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పగిడిపాల తిరుపతక్క (పిఓడబ్ల్యు)లు జిల్లా అధ్యక్షులు %ఁ% రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ మే 5-31 జరుగుతున్న 72 వ ప్రపంచ సుందరి పోటీలు (మిస్ వరల్డ్) హైదరాబాద్ లో జరగడం ద్వారా ఉద్యోగాలు వస్తాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలకు తినడానికి తిండి తాగడానికి నీళ్ళ, మౌలిక సదుపాయాలు కల్పించడం లో విఫలమైన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తానే అంటే తందనా అనడం ఇంకా గమ్మత్తుగా ఉంది అని అన్నారు. ప్రజలకు పింఛన్లు ఇందిరమ్మ ఇళ్ళు, సిసి రోడ్లు సైడ్ కాల్వలు నిర్మించాలని ఏడాది కి లక్ష ఉద్యోగాలు హుష్ కాకి, ఉద్యోగ కాలెండర్ ప్రకటించలేదేం, మరిచి మద్యం, మాదకద్రవ్యాలు నియంత్రణ, మహిళా భద్రత మహిళా హింస లపై చర్యలు తీసుకోవాలని స్పృహ లేని ప్రభుత్వం.ఇది వదిలిపెట్టి మాట్లాడేది నరేంద్ర మోడీ భారతమాత ముచ్చట్లు చేసేవి స్త్రీ ని అగండి సరుకుగా కొలతలు నగ్నంగా ప్రదర్శనలు చేయించడం ప్రజాస్వామ్య వ్యవస్థ అవమానించడమే అన్నారు 4 కోట్ల ప్రజల ముక్తా కంఠంతో ప్రపంచ సుందరి పోటీలు ఏక కంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోఉద్గుల ఐలమ్మ ,సుశీల దుబ్బాక,భూపతి లక్ష్మి గోడిశాల కమలమ్మ,చంద్రకల చెల్లుమల్ల తదితరులు పాల్గొన్నారు..



## పార్టీ కోసం కష్టపడే వారికి సముచిత స్థానం కల్పిస్తాం : ఝాన్సీ రెడ్డి

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 28:

సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి దిశగా పయనిస్తోందని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంలోని సాయి గార్డెన్లో ఎంపీటీసీ క్లస్టర్, గ్రామ కోఆర్డినేటర్లతో పరిచయ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పార్టీ అభివృద్ధి కోసం పని చేసిన నాయకులందరికి సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టుతున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కోరారు. పార్టీ నాయకులకు ఏ కష్టం వచ్చిన అండగా ఉంటానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు జాటోతు నెహ్రూ నాయక్, గోపాల్ నాయక్, విజయ్ పాల్ రెడ్డి, మురళీగౌడ్, పూర్ణచందర్, దేవేంద్ర, యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# చంపుతానని బెదిరించిన కేసులో వ్యక్తికి రిమాండ్



## - గతంలో కేసు నమోదైన మారని తీరు

## - జైలుకు తరలింపు

పెద్ద వంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 28 :

భూవివాదంలో తోడబుట్టిన అన్నను చంపుతానని బెదిరించిన కేసులో ఆ వ్యక్తిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన కొండ సతీష్ అనే వ్యక్తికి ఆయన అన్న కొండా సమ్మయ్యకు మధ్య గత కొంతకాలంగా భూ వివాదంలో గొడవలు జరుగుతున్నాయి.

సోదరుడు సమ్మయ్య కుటుంబంతోపాటు హైదరాబాద్ కు బతుకుదెరువు కోసం వెళ్ళాడు. ఈ క్రమంలో ఆయన ఉన్నటువంటి సొంత భూమిని తమ్ముడు సతీష్ కు కౌలుకు ఇచ్చి వెళ్ళాడు. అన్న భూమిని కాజేయాలని భావించిన తను దానిలో భాగంగా సమ్మయ్యను భూమి మీదికి రాకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. అడ్డువచ్చిన వదినతో చెప్పలేని రీతిలో నానా బూతులు తిట్టి అన్నను కొట్టడానికి ప్రయత్నించమే కాకుండా చంపుతానని బెదిరించాడు. సోదరుని భూమిని కాజేయాలని చూస్తున్న సతీష్ పై సమ్మయ్య ఇటీవల పోలీస్ స్టేషన్లో కేసు పెట్టాడు. విచారణ జరిపిన పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. తోరూర్ జడ్జి మట్ట సరిత తీర్పు మేరకు అతనికి రిమాండ్ విధించారు.

# ప్రాణాలతో కొట్టుమిట్టు లాడుతున్న పీజీ విద్యార్థి

## - రాహూపై కేసు నమోదైయింది.... మీ పిర్యాదు తీసుకోవడం కుదరదు : - ఎస్సై నాయుడు

హైదరాబాద్ ,(నేటి ఫోకస్ న్యూస్):



చావు బ్రతుకులతో ఉన్న రాజేంద్రనగర్ వ్యవసాయం విశ్వవిద్యాలయంలో పీజీ చేస్తున్న వారిపై డబ్బు, బలగం, రాజకీయ అండదండలు ఉన్నోళ్లకే వత్తాసు చేస్తుండటంపై పలువురు క్యాంపస్ విద్యార్థులు, తదితరులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ లోని రాజేంద్ర నగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో పిజి చేస్తున్న పెర్మల రాహుల్ 25 అనే విధ్యార్థి స్నేహితునితో కలిసి తమ వ్యక్తిగత అవసరాల నిమిత్తం తోటి స్నేహితులతో పల్సర్ బైక్ పై భాగ్యనగరం లోకి వచ్చి తిరిగి క్యాంపస్ హాస్టల్ కు వెళ్లుతున్నారు. ఈ క్రమంలో ఈ నెల 26 వ. తేదీన (బుధవారం) రాత్రి సుమారు 10:30 గంటల ప్రాంతంలో దుర్గానగర్ ఛౌరస్తా (ఆరాంఘర్) వద్ద బైక్ ను టిప్పర్ ఢీ కొట్టడం జరిగింది. దీంతో బైక్ పై వెళ్ళుతున్న ఇద్దరిలో మనోహర్ కు స్వల్ప గాయాలు కాగా పేర్మల రాహుల్ కు తీవ్ర గాయాలు కావడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. రాహుల్ను హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇది ఇలా ఉంటే టిప్పర్ తో ఢీ కొట్టిన డ్రైవర్ 27వ. తేదిన సంబందిత పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే బాదితులకు ఎలాంటి సమాచారం లేకుండా చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న రాహుల్ పై కేసు నమోదు చేశామని సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్సై నాయుడు అంటున్నారని రాహుల్ కుటుంబ సభ్యులకు డొంక తిరుగుడు సమాధానం చెప్పడం జరిగిందని వారు తెలిపారు. 150 కిలో మీటర్ల దూరంలో ఉన్న మన్ననూర్ నుంచి ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించిన అనంతరం గురువారం సాయంత్రం స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తే టిప్పర్ డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదుతో మీ బాబు (రాహుల్ పై) కేసు చేశామని ఇక మీ ఫిర్యాదు అవసరం లేదని ఎస్సై ఫిర్యాదు తీసుకోము ఎఫ్ఆర్ నమోదు చేయమని అంటున్నట్లు బాదితులకు వాపోతున్నారు. చావు బ్రతుకులతో కొట్టుమిట్టాలాడుతున్న రాహుల్ తండ్రి, తల్లి, తమ గోడును ఎవరికి చెప్పాలో తెలియక మౌనంగా ఉండి పోయారు. మా బాబుకు న్యాయం చేసే వరకు ఎట్టి పరిస్థితుల్లో వెనక్కి అడుగు వేసే ప్రసక్తే లేదని వారు ఫోకస్ న్యూస్ వాపోయారు.

## టీచర్స్యయం. ఎల్. సి శ్రీపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన డీఎస్సీ 2008 కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు

నర్సింహులపేట నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిది, కొమ్మిరె యాకయ్య మార్చి 28

నూతంగా టీచర్ యం. ఎల్. సి,గా ఎన్నికై పింగిలిశ్రీపాల్ రెడ్డి మొదటి సారి నర్సింహులపేట మండల కేంద్రానికి విచ్చేసిన , సందర్భంగా ఎమ్మెల్సీకి,టి.యెస్ పి.ఆర్.టి.యు, నర్సింహుల పేట మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున,ఘన స్వాగతం పలికి, బైక్ ర్యాలీగా చౌరస్తా దగ్గర నుండి శ్రీ వెంకటేశ్వర దేవస్థానం వరకు ర్యాలీగా వెళుతూ, అంబేద్కర్ చౌరస్తాలో విగ్రహానికి పూలమాల సమర్పించి, ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పేరంబదూర్ శ్రీనివాస స్వామి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ, ఉపాధ్యాయుల సమస్యలపై, హక్కుల సాధనకు శక్తివంచన లేకుండా పరిష్కారం కొరకు పోరాడుతానని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో టీ.ఎస్. పి ఆర్ టి యు,జిల్లా బాధ్యులు ఎర్ర పూర్ణచందర్, అనుమండ్ల వెంకటరెడ్డి, ఓరుగంటి వెంకటయ్య, ఊడుగుల వెంకటేశ్వర్లు,ముత్తిలింగం, కొండ సంజీవ, మండల శాఖ బాధ్యులు, ఇతర ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. అనంతరం 2008 డీఎస్సీ సాధన సమితి సభ్యులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మెరుగు భాస్కర్ %మీాజ% శ్రీపాల్ రెడ్డిని, మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,బొకే లతో సత్కరించి, 2008 డీఎస్సీ సెలెక్టెడ్ అభ్యర్థుల యొక్క వేతనాలకు సంబంధించిన విధి విధానాలను ఏర్పాటు చేయడం లో కృషి చేయాలని మరియు తక్కువ వేతనం తో సుదూర ప్రాంతంలో ఉద్యోగం చేయడం అనేది భారంగా మారుతున్నందున స్థానికత ఆధారంగా ఉద్యోగాల్లోకి, తీసు కునే విధంగా ప్రభుత్వం తో మాట్లాడి మాకు సహకరించాలని వినతి పత్రాన్ని అందజేశారు..ఈ కార్యక్రమంలో %ఙూజ% సాధన సమితి సభ్యులు, రాజరత్నం, శ్రీనివాస్ ,అజయ్, శ్రీలత, స్వప్న, మాధవి, లక్ష్మీ కళ తదితరులు పాల్గొన్నారు